

# ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



## కొమురవెల్లి మండల్ కేంద్రం లో BRR ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



**సిద్దిపేట పవర్:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో BRR ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బొంగు రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం రోజు ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 అయిదు గంటల వరకు కొనసాగిన ఈ వైద్య శిబిరంలో మొత్తం 265 మందికి కంటి పరీక్షలు చేయగా పురుషులు 110 మంది మహిళలు 155 మంది పాల్గొని కంటి పరీక్షలు చేసుకోగా అందులో 85 మందిని శాస్త్ర చికిత్సలకు ఎంపిక చేసి ఆసుపత్రి ప్రత్యేక వాహనం ద్వారా పంపించినట్లు ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపకుడు బొంగు రాజేందర్ రెడ్డి తెలిపారు రోగులందరికీ ఉచితంగా చికిత్స రవాణా మందులు భోజన వసతులు కల్పిస్తామని శాస్త్ర చికిత్స అనంతరం ఫాలో అప్ ట్రీట్మెంట్ మరియు పేషెంట్ రివ్యూ కూడా నిర్వహిస్తామని తెలిపారు గ్రామాలలో ఇలాంటి వైద్య శిబిరాలు మరెన్నో ఏర్పాటుచేసి ప్రజలకు సేవలు అందిస్తామని పేర్కొన్నారు BRR ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొని ఆయన మాట్లాడుతూ BRR ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొమురవెల్లి మండలంలోని పేద ప్రజలకు మరియు పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం యువతకు క్రీడారంగంలో ప్రోత్సాహం వైద్య శిబిరాలు చేయడం చాలా గొప్ప విషయమని కొనియాడారు గ్రామాలలో నిరుపేద కుటుంబాలకు చెందిన వారు మరణిస్తే ఆ కుటుంబ పరిస్థితులు తెలుసుకొని ఆ మృతుల కుటుంబాలకు BRR ఫౌండేషన్ తరపు నుండి ఆర్థిక సాయం అందించడంలో చాలా గొప్ప విషయం అని అన్నారు నిరుపేద కుటుంబాలలో ఆడపిల్ల పెళ్లి జరిగిన ఆ ఇంటి ఆడపిల్లకు పుస్తే మాట్టెలు అందించడంలో BRR ఫౌండేషన్ ముందున్నది అని అన్నరు యువతకు క్రీడా రంగంలో ఎన్నో సేవా కార్యక్రమాలకు ముందుండి నడిపిస్తున్న BRR ఫౌండేషన్ సేవలందించడంలో చాలా గొప్ప విషయమని అన్నారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయా గ్రామాల తాజా మాజీ ఎంపీటీసీలు సర్పంచులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు....













## మెదక్ ఎమ్మెల్యేపై ఎస్పీకి బీఆర్ఎస్ నాయకుల ఫిర్యాదు

**సిద్దిపేట పవర్:** మెదక్ ప్రజల గౌరవాన్ని పెంచే విధంగా ఎమ్మెల్యే రోహిత్ వ్యాఖ్యలు ఉండాలి.. కానీ అతని వ్యాఖ్యలు దిగజార్చే విధంగా ఉన్నాయని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. ఈ నెల 17న మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ అతనిపై కేసు నమోదు చేయాలని మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు మెదక్ ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డిని కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ--- సిద్ధాంతపరంగా విమర్శలు చేసుకోవాలి కానీ ఇది సమంజసం కాదని అన్నారు. మెదక్ ప్రజల గౌరవాన్ని పెంచే విధంగా ఎమ్మెల్యే వ్యాఖ్యలు ఉండాలి---కానీ అతని వ్యాఖ్యలు దిగజార్చి విధంగా ఉన్నాయని తెలిపారు. చట్టాలు చేసే ఎమ్మెల్యేనే అలాంటి వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని విమర్శించారు. సమాజానికి ఏమి మెసేజ్ పంపుతున్నారని ధ్వజమెత్తారు. పద్ధతి మార్చుకొని మెదక్‌ను అభివృద్ధి చేయాలని కోరారు. మెదక్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని ఎన్నో హామీలు ఇచ్చారనీ వాటిని నెరవేర్చి మెదక్‌ను అభివృద్ధి పథంలో నడిపించాలని డిమాండ్ చేశారు. అలాగే ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారెంటీలను అమలుపరచాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సందర్భంగా రకరకాల హామీలు ఇచ్చి కుట్రపూరితంగా మాట్లాడి ఇక్కడ ప్రజలతో ఓట్లు వేయించుకొని ఇక్కడి ప్రజలను మోసం చేశారని పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ రాయాయంపేటలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఫిర్యాదు చేస్తే ఇది మా పరిధిలోకి రాదంటూ ఆ ఫిర్యాదు రిజెక్ట్ చేయడం జరిగిందని తెలిపారు. అలాంటప్పుడు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త రవీందర్ రెడ్డిని పోలీస్‌స్టేషన్ తీసుకువచ్చి కొట్టి అతని ఫోన్ సీజ్ చేశారు.. ఇది ఎక్కడి న్యాయమని ప్రశ్నించారు. పోలీసులు ఈ కొట్టుడు సంస్కృతి ఏంటని అన్నారు. తప్పు చేస్తే కేసు నమోదు చేయాలన్నారు. కానీ పోలీసుల పనితీరు ప్రభుత్వానికి ఒక న్యాయం, ప్రతిపక్షాలకు ఒక న్యాయంలా ఉందని అన్నారు. ప్రజాస్వామ్యంలో చట్టం అందరికీ సమానమే అని తెలిపారు. కానీ పోలీసుల తీరు ప్రజాస్వామ్యయుతంగా లేదని చెప్పారు. పోలీసుల చర్య ద్వారా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను భయపెడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.



## హనుమంతుడి దయవల్ల బీఆర్ఎస్‌పార్టీకి జయమే కలుగుతుంది

**సిద్దిపేట పవర్:** హనుమాన్ అనుగ్రహంతోనే రాష్ట్రం సుభిక్షంగా ఉందని, మానసిక ప్రశాంతతకు నాచారం ధ్యానాంజనేయస్వామి ఆలయం తార్కాణంగా ఉందని తెలంగాణ జాగృతి సంస్థ వ్యవస్థాపకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు.ఇవాళ వర్గల్ మండలం నాచారంగుట్ట సమీపంలో వెలసిన ధ్యానాంజనేయస్వామి ఆలయ 4వ వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన యజ్ఞ యాగ క్రతువులో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అఖిలభారత హనుమాన్ దీక్షా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ దుర్గాప్రసాద్‌స్వామిజీతో కలిసి పాల్గొన్నారు.

